# యేసు కట్టిన సంఘము

## (The Church Jesus Built)

### సువార్తలు

యేసే క్రీస్తని, దేవుని కుమారుడునైయున్నాడని విశ్వసించుటను బట్టి "నేను నా సంఘమును కట్టుదును" (మత్తయి 16:18)అని యేసు చెప్పెను.

ఒక కాలము వచ్చుచున్నది... దేవుడు ఆత్మ గనుక ఆయనను ఆరాధించువారు ఆత్మతోను సత్యముతోను ఆరాధింపవలెను. యోహాను 4:23,24

యేసు మూలరాయియైయున్నాడు. లూకా 20:17

సంఘము యొక్క పవిత్రత మరియు సహవాసము. మత్తయి 18:17

యేసు ఇలా చెప్పెను, "ద్రాక్షావల్లిని నేను, తీగెలు మీరు... నాకు వేరుగా ఉండి మీరేమియు చేయలేరు." యోహాను 15:5

"ఈ దొడ్డివి కాని వేరే గొఱ్ఱెలును నాకు కలవు; వాటిని కూడా నేను తోడుకొని రావలెను, అవి నా స్వరము వినును, అప్పుడు మంద ఒక్కటియు గొఱ్ఱెల కాపరి ఒక్కడును అగును." యోహాను 10:16

"నా యిల్లు నిండునట్లు నీవు రాజ మార్గములలోకి కంచెలలోనికి వెళ్ళి లోపలికి వచ్చుటకు అక్కడివారిని బలవంతముచేయుము; ఏలయనగా పిలువబడిన ఆ మను ష్యులలో ఒకడును నా విందు రుచి చూడడని మీతో చెప్పుచున్నాననెను." లూకా 14: 23,24

"మరియు జనులు తూర్పు నుండియు పడమట నుండియు ఉత్తరము నుండియు దక్షిణము నుండియు వచ్చి, దేవుని రాజ్యమందు కూర్చుందురు." లూకా 13:29

### అపొస్తలుల కార్యములు

వారి సంఖ్యకు మరో మూడు వేలమంది చేర్చబడిరి. 2:41

"మరియు ప్రభువు రక్షణ పొందుచున్నవారిని అనుదినము వారితో చేర్చుచుండెను." 2:47

"వీరు అపొస్తలుల బోధయందును సహవాసమందును, రొట్టె విరుచుటయందును ప్రార్థన చేయుటయందును ఎడతెగక యుండిరి." 2:42

"విశ్వసించినవారందరును ఏక హృదయమును ఏకాత్మయు గలవారైయుండిరి. 4:32

సంఘము క్షేమాభివృద్ధినొందుచు, పరిశుద్ధాత్మచేత ఆదరణ కలిగి, విస్తరించుచు ప్రభువునందు భయము కలిగియుండెను. 9:31

పౌలు దేవుని రాజ్యమును (దేవుని చిత్తము, 20:27) 2 సంవత్సరాల 3 నెలలు ఎఫెసులో బోధించెను. 19:8

అపొస్తలులు ప్రతి సంఘములో పెద్దలను నియమించెను. 14:23; 20:28,32 చూడండి.

"మొట్ట మొదట అంతియొకయలో శిష్యులు క్రైస్తవులనబడిరి." 11:26

ప్రతివాడును తన శక్తికొలది సహోదరులకు సహాయము చేయుటకు ఇచ్చెను. 11:29

"వారు ఉపవాసముండి ప్రార్థన చేసి వారి మీద చేతులుంచి వారిని పంపిరి." 13:3

"వారందరు పరిశుద్ధాత్మతో నిండినవారై దేవుని వాక్యమును ధైర్యముగా బోధించిరి." 4:31. 8:4 చూడండి.

ఆదివారమున మేము రొట్టె విరుచుటకు కూడినప్పుడు. 20:7

రోమా ప్రయాణంలో: "అక్కడ కొంతమంది సహోదరులను చూచితిమి." 28:14

### పత్రికలు

అపొస్తలుడైన పౌలు చెప్పెను, "నేను పునాది వేసితిని, ... ప్రతి వాడు దాని మీద ఏలాగు కట్టుచున్నాడో జాగ్రత్తగా చూచు కొనవలెను." 1 కొరింథీ. 3:10

"ఫిలిప్పీలో ఉన్న క్రీస్తు యేసునందలి సకల పరిశుద్ధులకును అధ్యక్షులకును పరిచారలకును..." ఫిలిప్పీ. 1:1

"మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా మనము దేవునియందు అతిశయ పడుచున్నాము; ఆయన ద్వారానే మనము ఇప్పుడు సమాధాన స్థితి పొందియున్నాము." రోమా 5:11

"కాబట్టి క్రీస్తుతో మనమందరము ఒక్క శరీరములోనికి ఒక్క ఆత్మయందే బాప్తిస్మము పొందితిమి. 1 కొరింథీ. 12:12,13. 12:27-31 చూడండి.

"తనలోనున్న ప్రతి అవయవము తన తన పరిమాణము చొప్పున పనిచేయుచుండగా ప్రతి కీలు వలన గలిగిన బలము చేత అతుకబడి, ప్రేమయందు తనకు క్షేమాభివృద్ధి కలుగునట్లు శరీరమునకు అభివృద్ధి కలుగజేసికొనుచున్నది. ఎఫెసీ 4:16. 1 తిమోతి 1:3; 3:15; 5;17; ప్రకటన 2:1-7 చూడండి.

రోమాలో ఉన్న సంఘము: విశ్వాసమునకు విధేయులగునట్లు అన్యజనములనుండి ప్రజలను పిలుచుట. రోమా 1:5; 16:26

“మీరు నా ప్రజలు కారని యేచోటను వారితో చెప్పబడెనో, ఆ చోటనే జీవముగల దేవుని కుమారులని వారికి పేరు పెట్టబడును.” రోమా 9:26

మన శరీరములను సజీవయాగముగా సమర్పణ చేసికొనుటకు క్రీస్తు శరీరములో మనం చేయవలసిన పనులు మరియు చర్యలను ఎంచుకొనుట. రోమా 12:1, 4-8

“దేవుని నానావిధమైన కృప విషయమై మంచి గృహనిర్వాహకులైయుండి, యొక్కొ క్కడు కృపావరము పొందిన కొలది యొకనికొకడు ఉపచారము చేయుడి.”1 పేతురు4:10

మీరు క్షయబీజము నుండి కాక, శాశ్వతమగు జీవముగల దేవుని వాక్య మూలముగా అక్షయ బీజము నుండి పుట్టింపబడినవారు గనుక నిష్కపటమైన సహోదర ప్రేమ కలుగునట్లు,... యొకనినొకడు హృదయ పూర్వకముగాను మిక్కటముగాను ప్రేమిం చుడి. 1 పేతురు 1:22,23.

సువార్తలు మరియు పత్రికల మధ్య ఉన్న అపొస్తలుల కార్యములులోని సారాంశమును చదువుట కొరకైన సూత్రము ఈ పటములో ఉదహరించబడింది. దయచేసి తరువాత ఉన్న సూచనలను అనుసరించండి.

**క్రీస్తు యేసునందున్న దేవుని సంఘము (1 థెస్స. 2:14).**

దీనికి ముందటి పేజీలలోనున్న మూడు వరుసలను దయచేసి గమనించండి. యేసు తాను అపొస్తలుల కార్యములలో రాజుగాను మరియు యాజకునిగాను ఆయన ఏమి చేయాలని ప్రణాళిక వేసెనో దానిని గూర్చి మొదట ఆయన ఏమి చెప్పెనో వినాలని కోరుతున్నాము (1వ పటము). ఆయన ఆలోచనలను మనము అర్థము చేసికొనిన తరువాత అపొస్తలుల కార్యములలో ఆయన ఏమి చేసాడు మరియు ఎలా చేసాడు అనేది చూస్తాము (2వ పటము). ఆ తరువాత యేసు బోధించినది (సువార్తలు) మరియు చేసినది (అపొస్తలుల కార్యములు) సంఘములలో ఎలా పని చేసెనో తెలుసుకొనుటకు మనము పత్రికలను చదువగోరుతున్నాము (3వ పటము). యేసు కట్టిన సంఘమును గూర్చి మన ఇరుగుపొరుగు వారికి బోధించేలా క్రైస్తవులైన మనకు సహాయపడుటకు ఈ పటము రూపొందించబడింది.

**ఒకటవ పటము:** భవిష్యత్తులో యేసు తాను కట్టదలచిన సంఘము యొక్క ఆయన దృక్పథమును మనము అర్థం చేసికొనేలా ఈ లేఖనములు సహాయపడతాయి.

**రెండవ పటము:** అపొస్తలుల కార్యములలోని లేఖనములను బట్టి మనము ఆయన కట్టిన సంఘమును చూడగలము.

**మూడవ పటము:** నేడు యేసు కడుతున్న సంఘము లేదా ఆయన కట్టాలని ఆశిస్తున్న సంఘయము పట్లనున్న మన దృష్టిని సంఘములకు వ్రాయబడిన పత్రికలు నింపుతాయి.

ప్రతి ఒక్క సంఘము యొక్క సువార్తీకరణ కార్యక్రమములను బట్టి ఆయన సంఘములో సభ్యులు “చేర్చబడుచూ” ఉన్నారు. ఆరోగ్యకరమైన సంఘము రెండు చోట్ల విజయవంతమైనదిగా ఉంటుంది:

ఒకటి, ప్రతి సభ్యుడు క్రీస్తు శరీరము ఆరోగ్యముగా ఉండేలా సహాయం చేయడానికి వ్యక్తిగతంగా తోడ్పడతాడు (1 కొరింథీ. 12:12,13; ఎఫెసీ. 4:14-16). శిరస్సైన యేసుక్రీస్తు చిత్తము క్రింద పనిచేయుటకు మార్గమును కనుగొనే సభ్యుల చేత ఈ శరీరము తయారుచేయ బడుతుంది (ఎఫెసీ. 1:22,23). శరీరములో ఉండి యున్నందున మనము పొందిన బలమును మరల శరీరమునకు తిరిగిఇచ్చే మార్గమును కనుగొంటాము (1 పేతురు 4:10). సభ్యులు శరీరమును బలమైనదిగా ఉంచుతారు (రోమా 15:14). మనము ఫలించే సామర్థ్యమును కలిగియున్నాము (2 పేతురు 1:8).

రెండు, నశించినవారిని వెదకి రక్షించుట కొరకు ఆయన ప్రణాళికలను మనము నెరవేర్చుటను బట్టి మన రాజుకు సేవ చేస్తాము. మనము దేవునితో సమాధాన స్థితిని పొందియున్నాము (రోమా 5:11), గనుక మనకు సమాధాన పరిచర్య అనుగ్రహించ బడినది (2 కొరింథీ. 5:18-21; మత్తయి 28:18-20; 3 యోహాను 3-8). ఫలించుట అంటే ఇదే. ఒక సంఘము ఫలించేదిగా ఉండుట కొరకై మొదటమనము క్రీస్తు శరీరము యొక్క ఫలించే సామర్థ్యములను పొందవలసియున్నది (2 కొరింథీ. 10:15). రోగంతో ఉన్న ఒక బాతు బంగారు గుడ్లు పెట్టే సామర్థ్యాన్ని కలిగియుండదు కదా!

## చర్చ కొరకైన ప్రశ్నలు

1. ఈ పటమును ఉపయోగించుటకై సూచనల కొరకు దయచేసి పటము తరువాత ఉన్న పేజిని చదవండి. “రోగం కలిగిన బాతు బంగారు గుడ్లను పెట్టగల సామర్థ్యం కలిగియుండదు కదా!” అనే పాత సామెతను ఒక ప్రత్యేకమైన సంఘమునకు మనము ఎలా అన్వయిస్తాము?
2. అపొస్తలుల కార్యములను చదువుటకై ఒక విశిష్టమైన బైబిలు వ్యాఖ్యాన సహిత సూత్రమును ఉపయోగించే విలువతో ఈ పాఠము ప్రతి బైబిలు విద్యార్థిపై తప్పక ప్రభావము చూపవలెను. దయచేసి సూత్రమును వివరించండి.
3. యేసు తన సంఘమును గూర్చి మొదటిసారి ప్రస్తావించినప్పుడు “కట్టుట” అనే పదాన్ని వాడియున్నాడు. ప్రారంభించుట, స్థాపించుట లేదా నిర్మించుట అనే వాటి కంటే ఈ పదము ఎందుకని చక్కని పదము?

4. మన గత పాఠములో క్రొత్తజన్మలో ఉన్న ఉద్యమమును అర్థం చేసికోవడానికి అన్యులను సువార్తీకరణ చేయుటకైన పౌలు ఆజ్ఞను ఉపయోగించాము (అపొ. కార్య. 26:18). "సంఘము" అనే పదమును యేసు ఎలా ఉపయోగించెనో మనం అర్థం చేసుకొనుటకు ఈ లేఖనము మనకు ఎలా సహాయపడుతుంది?
5. కట్టే నిమిత్తము, నిర్మాణము కొరకు ఏదైనా సమకూర్చబడాలి. యేసు కట్టే పథకమును ప్రారంభించటానికి ఏమి ప్రకటించబడింది? మొదటి అపొస్తలిక ప్రసంగానికి ఎంత మంది హాజరయ్యారు?
6. పౌలు కొరింథీయులకు వ్రాసిన పత్రికను చదవడం అనేది, యేసు కొరకు ఒక సంఘమును కట్టుటకు మరియు ఊరకనే ఒక సంఘమును ప్రారంభించుటకు మధ్య ఉన్న వ్యత్యాసమును ఎలా తేటపరుస్తుంది? 1 కొరింథీ. 3:10ని బలపరిచేలా యేసు తనను గూర్చి తాను ఏమి చెప్పుకున్నాడు?
7. యాకోబు బావి యొద్ద సమరయ స్త్రీతో యేసు చేసిన సంభాషణ నుండి, భవనాలు ఉన్న చోట స్థలాలను బట్టి లేదా వేదిక మీద నిలబడే వ్యక్తి పేరును బట్టి యేసు కట్టిన సంఘము వివరించబడలేదని మనము ఎలా అర్థము చేసుకుంటాము?
8. అపొ. కార్య. 2:42; 4:32; 9:31లో మనకు పరిచయము చేయబడిన సంఘ వివరణను యోహాను 15:1-8; 1 కొరింథీ. 12:12-31; ఎఫెసీ. 4:14-16లో ఉన్న సంఘ దృక్పథము ఎలా వివరిస్తుంది?
9. అపొ. కార్య. 13:3లో ఉపవాసముండి ప్రార్థించే సంఘటనతో యోహాను 10:16 మరియు లూకా 13:29లో యేసు చెప్పిన దానికి ఉన్న సంబంధాన్ని దయచేసి వివరించండి. ఇప్పుడు దీనిని రోమా 1:5; 9:26లో ఉన్న సమాచారముతో కలిపి "అంతస్తు" (caste) అనే దానిని గూర్చి మరియు యేసు కట్టిన సంఘమును గూర్చి ఒక పేరాగ్రాఫ్‌ను వ్రాయండి.
10. అపొ. కార్య. 2:47 పై సమాధానపరచు పరిచర్య అనే దృక్పథము ఏ విధంగా వెలుగును ప్రసరిస్తుంది?
11. యేసుకు విధేయులైన ప్రజలందరికి పరిశుద్ధాత్మ ఎలా అనుగ్రహించబడిందో అపొ. కార్య. 2:38 మరియు 5:32లో మనకు తెలియజేయబడింది. తన తండ్రి కొరకైన యేసు సువార్తీకరణ కార్యక్రమములో పరిశుద్ధాత్మ ఎంత చురుకుగా ఉండెనో బయలుపరిచే మరొక యాభై లేఖనములు అపొస్తలుల కార్యములలో ఉన్నాయి. దయచేసి రోమా పత్రిక ఎనిమిదో అధ్యాయమును చదివి "విశ్వసించిన వారికి" పరిశుద్ధాత్మ అనుగ్రహించబడిన కారణమున క్రైస్తవులు ఆనందించే కొన్ని ఆశీర్వాదములను పేర్కొనండి.
12. యేసు తాను కట్టాలని ప్రణాళిక వేసిన సంఘము కొరకు తన మనస్సులో కలిగిన సంఘ ప్రభుత్వము అపొ. కార్య. 14:23లో ఉన్న పెద్దల యొక్క నాయకుల బహుళత్వము అని మనము అర్థము చేసుకుంటాము. తిమోతి మరియు తీతుకు వ్రాయబడిన పత్రికలలో మనము మరింత వివరాలను తెలిసికొంటాము. ఒక స్థానిక సంఘమును రూపించే ప్రతి సమాజములో ఉన్న పెద్దలే విచారణకర్తలై యుండగా, ఒక ఉపదేశకుని (preacher) పని ఏమిటి?